# ప్రభురాత్రి భోజనం లేదా ప్రభు సంస్కారం

## విశ్వాసులు ప్రభువు బల్లవద్ద ప్రభువు సన్నిధిని అనుభవిస్తారు

పిల్లలకు బోధించేవారు L3b చదివి అధ్యయనం చేయాలి.

**ఆరాధన నడిపించేవారి కొరకు మార్గదర్శక సూత్రాలు (పరిచయం అనే అధ్యాయంలోని అధ్యయన పాఠం) అనే పాఠం మీరింకా చదవకపోతే దయచేసి ఇప్పుడు చదవండి.**

**ప్రార్థన :** "ప్రభువైన యేసూ, నేనూ మరియు సంఘం నిన్నుజ్ఞాపకం చేసుకొంటూ రొట్టెను మరియు ద్రాక్షరసాన్ని తీసుకొనే సమయంలో క్షమాపణను దయచేసే నీకృపను మరియు జీవదాయకమైన నీ ఆత్మను అనుభవించడానికి సహాయం చేయి".


**1. మీ సంఘాన్ని లేదా సహవాసాన్ని ప్రభురాత్రి భోజనంలో నడిపించడానికి మీ మనసును మరియు హృదయాన్ని దేవుని వాక్యంతో సిద్ధపర్చుకొండి.**

20 శతాబ్దాలుగా ప్రభువుబల్ల, లేదా ప్రభురాత్రి భోజనం లేదా ప్రభుసంస్కారం క్రైస్తవ ఆరాధనకు కేంద్రబిందువుగా ఉంది.

### నేపథ్యం



- రొట్టె మరియు ద్రాక్షారసం నిజంగానే యేసుప్రభువు యొక్క భౌతిక శరీరం మరియు రక్తం అని చెప్పడం ద్వారా కొన్ని సంఘాలు తప్పు చేస్తున్నాయి.
- మరికొన్ని సంఘాలు రొట్టె మరియు ద్రాక్షారసం కేవలం గుర్తులేననీ అవి మనకు ఏమీ చేయవని చెప్పడం ద్వారా తప్పు చేస్తున్నాయి.



- క్రింద సూచించినబడిన వాక్యభాగాలు చదువుతున్నప్పుడు దేవుని వాక్యం దానిని గూర్చి ఏం చెప్తుందో తెలిసికొండి.

**నిర్గ.కా. 12:21-28**

- "పస్కా" బలిపశువును సిద్ధపర్చవల్సిందిగా ఐగుప్తులోని ఏ ప్రజలకు ఆజ్ఞాపించబడింది?
- బలి అర్పించిన రక్తంతో వారేం చేశారు?
- పస్కా బలి అర్పించిన వారి కొరకు దేవుడేం చేశాడు?

**నిర్గమ 16:2-5**

- ఇశ్రాయేలీయులు మోషే వెంట సుదీర్ఘ ప్రయాణం చేస్తున్నప్పుడు దేనికొరకు చింతించారు?
- ప్రజల అవసరాలను తీర్చడానికి దేవుడు ఏమనుగ్రహించాడు?
- దేవుడు తమకు ఉచితంగా అనుగ్రహించిన ఆహారాన్ని ఇశ్రాయేలీయులు ఏమని పిలిచాడో నిర్గ. 16:30-31లో చూడండి.

**మార్కు 8:1-9**

- తన బోధను శ్రద్ధగా వింటున్న ప్రజలను చూసి యేసు ఏమనుకొన్నాడు?
- ప్రజలు యేసు బోధను వింటూ కూర్చున్న ప్రదేశం ఎటువంటిది?
- ప్రజల అక్కర తీర్చడానికి యేసు ఏం దయచేసాడు?

**యోహాను 6:25-36**

- దేవుడు అద్భుతమైన మన్నా దయచేసినప్పుడు ఇశ్రాయేలీయుల నాయకుడైన మోషే ఎలా యేసును పోలియున్నాడు?
- మోషే కంటె యేసు ఎలా గొప్పవాడు?

**యోహాను 6:48-51**

- తనయందు విశ్వాసముంచే వారందరికి ఏమిస్తానని యేసు వాగ్దానం చేశాడు?

**యోహాను 6:52-64**

- తన "శరీరం"తిని "రక్తం" త్రాగే వారందరికీ యేసు ఏమిస్తాదనని వాగ్దానం చేశాడు?
- ఆయన వారికి ఇంకా ఏం వాగ్దానం చేశాడు?
- విశ్వాసులు క్రీస్తును ఎలా తింటారు? ఎలా తాగుతారు? (63, 64 వచనాలు)

**మత్తయి 26:26-29**

- యేసు మరియు ఆయన శిష్యులు యూదా మతాచారాన్ని అనుసరించి పస్కా విందును ఆరగిస్తున్నప్పుడు ఏం జరిగింది?
- పస్కా రొట్టెను యేసు ఏమని పిలిచాడు?
- పస్కా విందులో ద్రాక్షరసాన్ని ఆయన ఏమన్నాడు?
- ఏం చేయమని తన శిష్యులకు యేసు ఆజ్ఞాపించాడు?

**1 కొరింథి 10:16-22లో** క్రింది విషయాలు కనుక్కోండి.

- విశ్వాసులు ప్రభు సంస్కారంలో పాల్గొనేటప్పుడు గిన్నెలోని ద్రాక్షరసం తాగితే ఏమవుతుంది? (16వ వచనం)
- విశ్వాసులు ప్రభు సంస్కారంలో రొట్టె తిన్నప్పుడు ఏం జరుగుతుంది?
- అన్యులు విగ్రహాలకర్పించే వాటిని తినే విశ్వాసులకు ఏం ప్రమాదం జరుగుతుంది?

**1 కొరింథీ 11:25-34లో** క్రింది విషయాలు తెలుసుకొండి.

- ప్రభురాత్రి భోజనంలో పాల్గొనడమంటే ఒక ప్రాముఖ్యమైన సందేశం ఇవ్వడం అని ఎలా చెప్పవచ్చు? (26వ వచనం)
- ప్రభురాత్రి భోజనంలో పాల్గొనకముందు విశ్వాసులు ఏం చేయాలి? (27 & 28 వచనాలు)
- ఇతర విశ్వాసులపట్ల ప్రేమ కలిగిఉండకుండా ప్రభు సంస్కారంలో పాల్గొంటే మన కొరకు ఏ ప్రమాదం పొంచి ఉంటుంది?

**2. మీ జతపనివారితో కలిసి రాబోయే వారంలో చేయవల్సిన పనుల ప్రణాళిక తయారుచేయండి.**

ఆరాధనకు రాలేని రోగులకు మరియు బలహీనంగా ఉన్న వారి దగ్గరికి పరిచారకులు ప్రభురాత్రి భోజనం తీసుకొని వెళ్ళాలి.

ఎవరైనా విశ్వాసులు ప్రభురాత్రి భోజనానికి విలువనివ్వనట్టు అనిపిస్తే వారితో మాట్లాడి క్రీస్తు శరీరం మరియు రక్తానికి విలువనిచ్చి గౌరవించవల్సిన అవసరం ఏమిటో వారితో చర్చించండి.

ప్రభురాత్రి భోజనం అందించేవారు యేసు ప్రభువు మరియు పౌలు ఇచ్చినంత ప్రాముఖ్యతను మరియు విలువను ప్రభురాత్రి భోజనానికి ఇవ్వాలంటే మార్గాలేమిటో మీ జత పనివారితో చర్చించండి.

ప్రభురాత్రి భోజనం ఆచరించేటప్పుడు విశ్వాసులు క్రీస్తు సన్నిధిని అనుభవించేలా దానినందించేవారు ఎలా చేయగలరో మీజతపనివారితో చర్చించండి.


సంఘ పెద్దలు మరియు కుటుంబ పెద్దలు ప్రభురాత్రి భోజనం గూర్చి ఏమీ మాట్లాడకుండా గానీ లేదా దానిని గూర్చి పూర్తిగా వివరిస్తూగాని దానినందిచేలా వారికి శిక్షణ నివ్వడానికి ప్రయత్నించండి.(విశ్వాసుల హృదయములందు పరిశుద్ధాత్ముడు పనిచేయుచుండగా రొట్టె మరియు ద్రాక్షరసము వారితో మాట్లాడనివ్వండి.)

**3. మీ జతపనివారితో కలిసి ఆరాధన సమయం కొరకు కార్యక్రమం రూపొందించండి.**

పిల్లలు తాము సిద్ధపర్చుకొన్న నాటికను, కవితలను మరియు ప్రశ్నలను ప్రదర్శించేలా చూడండి.

పాఠం మొదటి భాగంలో ఇవ్వబడిన ఏ విషయాన్నైనా ప్రదర్శించండి లేదా చెప్పండి. మీరు తెలుసుకొన్న విషయాలను గూర్చి ప్రశ్నలడగండి.

- యూదుల పస్కా పండుగ – నిర్గమ 12:21–28.
- ఆకాశం నుండి ఆహారం – నిర్గమ 16:2–5 & 30, 31.
- యేసు 4,000 మందికి ఆహారం పెట్టుట. మార్కు 8:1–9.
- తన శరీరాన్ని తినమని యేసు శిష్యులకు చెప్పడం మరియు ఆయన తన శిష్యులకు వాగ్దానం చేసిన విషయాలు యోహాను 6:25–36; 48–64.
- యేసు ప్రభురాత్రి భోజనపు ఆచారాన్ని స్థాపించుట మత్తయి 26:26–29.
- ప్రభురాత్రి భోజనంలో రొట్టెతిని ద్రాక్షరసం త్రాగడం యొక్క అసలు అర్థమేమిటి? 1 కొరింథి. 10:16–20.
- ప్రభురాత్రి భోజనానికి ముందు మనం మన పాపాలను ఎందుకు ఒప్పుకొంటాం? 1 కొరింథి. 11:25–34.



ఒకవేళ విశ్వాసులలో ఎవరైనా బాగా పాడగలిగి ఉంటే వారి వద్ద యేసు సిలువను వర్ణించే మంచి పాట ఏదైనా ఉండే అది ఇతరులకు నేర్పించి వారు పాడేలా చూడండి. ఒకవేళ గట్టిగా పాడడం కుదరకపోతే నెమ్మదిగా పాడాలి.

**ప్రభురాత్రి భోజనం** పరిచయం చేయడానికి ఆదికాండం 4:1–14 చదవండి లేదా ఆదాము కుమారుడైన హేబేలు దేవునికి నిర్దోశమైన గొర్రెపిల్లను బలిగా ఇచ్చిన కథ చెప్పండి. మనలను దేవుని దగ్గరికి చేర్చగల నిర్ధోషబలి యేసు అని వివరించండి. రొట్టెను ద్రాక్షరసాన్ని తీసుకోక ముందు నిశ్శబ్దంగా తమ పాపాలను దేవుని ముందు ఒప్పుకోవడానికి విశ్వాసులకు సమయమివ్వండి. ఒకవేళ వారు బహిరంగ పాపాలు చేస్తే అవి సంఘం ఎదుట ఒప్పుకోవచ్చు.

**కంఠత వాక్యం :** 1 యోహాను 1:7–9.

Copyright © 2004 by Paul-Timothy. May be freely copied. Download from www.Paul-Timothy.net